వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 15 ఏప్రిల్ 2025

## కన్నుల పండుగగా శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి రథోత్సవం

**బద్వేలు రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో వెలసివున్న శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి వారి వార్షిక ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ ఆదిచెన్నకేశవ స్వాముల వారికి వైభవంగా రథయాత్రను నిర్వహించారు. వివిధ పుష్పాలతో సుందరంగా తీర్చిదిద్దిన రథంపై స్వామి వారు తన ఇరువురు దేవేరులతో కలసి దర్శనమిస్తూ చెన్నంపల్లి గ్రామ వీధుల్లో విహరించి భక్త జనులను కటాక్షించారు. రథోత్సవం పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ డాక్టర్ రవికుమార్ రెడ్డి వారి తనయుడు బద్వేలు టిడిపి కో ఆర్డినేటర్ రితేష్ రెడ్డిలు స్వామి అమ్మ వార్లను దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి రథోత్సవంలో పాల్గొన్నారు. రథోత్సవంలో పాల్గొనేందుకు సమీప గ్రామాలనుంచే కాక బద్వేలు పట్టణం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడం జరిగింది. ఈ సందర్బంగా రితీష్ రెడ్డి మాట్లాడుతు శ్రీఆది చెన్నకేశవస్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. స్వామి వారి రథోత్సవాన్ని వీక్షించడానికి వచ్చిన వేలాది మందితో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీరామనవమి వేడుకలు.

**చిట్వేలి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



శ్రీ రామనవమి సందర్భంగా తొమ్మిది రోజులు పాటు నిర్వహించే వసంతాల వేడుకలు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సోమవారంతో ఘనంగా ముగిశాయి. రాజుకుంట, అనుంపల్లి గ్రామాలలో గ్రామస్తులు సమిష్టిగా ఉదయం శ్రీ సీతారాముల కల్యాణాన్ని పండితులు సుబ్బు శర్మ వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం కళ్యాణం విగ్రహాలను ఊరేగింపు జరిపించారు. భక్తి పాటలతో పిల్లలు కోలాటాలు, యువత ఉత్సాహంగా కర్రసాము చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా పురుషులు మహిళలు పిల్లలు రంగులు పులుముకుని వసంతాలు పోసుకున్నారు. నింగికెగిసిన బాణాసంచా తారాజువ్వలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామ పెద్దలు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉభయ దారులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో గ్రామస్తులంతా మిక్కిలి సంతోషంతో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కోదండరామస్వామి చక్ర తీర్థ స్నానం





**రాజంపేట అర్బన్, ఒంటిమిట ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ముగియడంతో టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సోమవారం శ్రీ సీతారామ లక్ష్మణస్వామి ఉత్సవ మూర్తులకు స్నపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఉత్సవంగా తీసుకుని పుష్కరిణి వద్దకు తీసుకుని వచ్చారు. ఉత్సవమూర్తులకు అర్చకులు పాంచ రాత్ర ఆగమ ప్రకారం, వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో వేద మంత్రోత్సాహ పఠనంతో నేత్రపర్వంగా చక్రస్నానం నిర్వహించారు. ఉదయం 9:30 నుంచి 10:30 లోపల శ్రీ సీతారామ లక్ష్మణ చక్రత్తాల్వర్ల మూర్తులకు శ్రీ సూక్త పురుష సూక్త విష్ణు సూక్త పారాయణ ప్రకారంగా పాలు పెరుగు నెయ్యి తేనె చక్కెరతో పంచామృత అభిషేకం పసుపు చందనంతో అభిషేకం నిర్వహించి షోడ శోపచార పూజలు నిర్వహించి అద్భుతంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో అర్చకులు స్వామివారిని మేల్కొల్పి ఆలయ శుద్ధి ఆరాధన నిర్వహించారు. 9:00 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణ మూర్తులను తిరుచ్చిలోని సుదర్శన చక్రత్తాల్వర్లను చక్రస్నానం నిమిత్తం ఊరేగింపుగా పుష్కరణి వద్దకు తీసుకొని వెళ్లి వైభవపీతంగా భక్త జన సందోహాల మధ్య చక్ర తీర్థ స్నానాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నటేష్ బాబు, సూపర్నెంట్ హనుమంతయ్య, ఇన్స్పెక్టర్ నవీన్ భక్తులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులు వడగండ్ల వర్షం

**గాలుల దాటికి నేలరాలిన మామిడి..**

**గాలుల బీభత్సానికి కొట్టుకుపోయిన రేకుల షెడ్లు..**

**తడిచిపోయిన ధాన్యం..**





**లక్కిరెడ్డిపల్లె; ఏప్రిల్ 14 ప్రభాత వార్త**

మండలంలోని కుర్నూతల, పందిళ్ళపల్లె గ్రామాలలో సోమవారం సాయంకాలం ఉరుములు మెరుపులతో కూడిన వడగళ్ల వర్షంకి ఈదురు గాలులు తోడై మామిడి రైతును కుదేలు చేసే సాయి. కురునూతల సర్పంచ్ రమణయ్య ఇంటిపై ఉన్న రేకులు గాలులు దాటికి లేచిపోవడంతో ఇంట్లో ఉన్న బియ్యం బస్తాలు తో పాటు వంట సామాగ్రి పూర్తిగా తడిసి ముద్దయిపోయింది. పందిళ్ళ పల్లె గ్రామంలో మామిడి కాయలు గాలులు దాటికి రాలిపోవడంతో మామిడి రైతు లబోదిబోమంటూ గగ్గోలు పెడుతున్నాడు. అసలే అరకురా ఉన్న మామిడి పంట ఈదురు గాలులకు పూర్తిగా నేలరాలిపోవడంతో రైతన్నకు కంట కన్నీరే మిగిల్చినట్టు అవుతుంది. ప్రతి ఏడాది ఏప్రిల్ మే మాసంలో నిరంతరం ఈదురు గాలులు వడగళ్ల వర్షానికి మామిడి రైతు నష్టపోతూనే ఉన్నారు. ఉద్యాన శాఖ అధికారులు తూతూ మంత్రంగా మామిడికాయలు రాలిపోయిన రైతులు వివరాలు సేకరించడం తప్ప ఇప్పటివరకు మామిడి రైతుకు ఒరిగిందేమీ లేదనే చెప్పాలి. ఈ ఏడాది మామిడి రైతు ఎకరాకు రూ.2500 ఇన్సూరెన్స్ కొరకు జమ చేయడం జరిగింది. ఇప్పటికే వాతావరణంలో మార్పులు తో పంట రాకపోవడంతో పాటు ఎక్కడో అరకోర ఉన్న పంట కాయ దశలో ఉన్న నేపథ్యంలో ఈదురు గాలులు దాటికి నేలరాలిపోయి దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం రైతుకు ఇన్సూరెన్స్ ద్వారా మేలు చేకూర్చుతుందో లేదో వేచి చూడాల్సిందే. ఏదేమైనా ఈయడాది కూడా మామిడి రైతుకు ఎదురుకాళ్ళతో ఎదురుదెబ్బ తప్పడం లేదు.

# ముగ్గురుని బలిగొన్న అతివేగం

**కడప చెన్నై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం**

**తిరుమల నుంచి వస్తుండగా ప్రమాదం**

**దుర్ఘటనపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరా**

**మృతులు నంద్యాల జిల్లా వాసులు**

**స్పీడ్ సెన్సార్లు ఏమయ్యాయి?**



**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః**

అతివేగం ముగ్గురుని బలిగొంది. ఆపద మొక్కులవాడా అనాథ రక్షక అంటూ తిరుమల వెంకటేశ్వర స్వామిని సందర్శించుకుని తిరిగి వస్తున్న ముగ్గురుని మృత్యువు కనికరం చూపలేదు. జాతీయ రహదారిపై మరణ మృదంగం సృష్టించింది. అసలే జాతీయ రహదారి. దీనికి తోడు పట్టపగాళ్లేని వేగం. వేగాన్ని నిరోధించే వ్యవస్థ లేదు. జాతీయ రహదారిపై పోలీస్ పెట్రోలింగ్ నామమాత్రంగా మారింది. ఫలితంగా ప్రమాదాలు అనివార్యమయ్యాయి. ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. తిరుమల దర్శనం చేసుకుని తిరిగి నంద్యాల వెళుతున్న స్కార్పియో వాహనం ఎదురుగా వస్తున్న కడప డిపోకు చెందిన ఏసి బస్సును ఢీకొనడంతో స్కార్పియో లో వస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు .అతి వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం , అంతే వేగంతో వస్తున్న కడప డిపోకు చెందిన ఏసి బస్సును ఢీకొనడంతో ప్రమాద జరిగింది. ఒక మృతదేహం వేలాడుతూ, మరో రెండు దేహాలు స్కార్పియో ఇరుక్కుని బీతాహంగా సంఘటన స్థలం కల్పించింది. బస్సును ఢీకొన్న స్కార్పియో టాప్ మొత్తం లేచి దూరంగా పడిపోయిందంటే ఎంత వేగంగా వాహనం నడిపారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనలో వెనుక వస్తున్న పోలీసు వాహనం బొలెరో కూడా చెట్టుకు ఢీకొంది. కడప తిరుపతి ఏసి బస్సును కూడా ఢీకొట్టిన స్కార్పియోలో ప్రయాణిస్తున్న నంద్యాల జిల్లా బండి ఆత్మకూర్ మండలం సోమరాజుల పల్లెకు చెందిన వినోద్ అక్కడికక్కడే మరణించాడు. అలాగే చాగలమర్రి మండలం బి కొత్తపల్లి కు చెందినతో పాటు ధర్మారెడ్డి మృతి చెందాడు. అదేవిధంగా నంద్యాలకు చెందిన తేజేశ్వర నాయుడు కూడా అక్కడికక్కడే మరణించాడు. ఈ ప్రమాదంలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న నంద్యాల కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ సునీల్ కుమార్ కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. సునీల్ కుమార్ ను కడప రిమ్స్ కు తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వెంటనే సంఘటన స్థలానికి కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట సీఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్ చేరుకొని రాకపోకలు పునరుద్ధరించారు. స్కార్పియో నుంచి మృతులను వెలికి తీసేందుకు చాలా కష్టపడ్డారు. మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా మారిపోయాయి. ఈ రోడ్డు ప్రమాదం దుర్ఘటనపై రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందించాలని ఆదేశించారు. పోలీసు సహాయక చర్యలు చేపట్టారు. ఒంటిమిట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతివేగాన్ని నిరోధించే వ్యవస్థ విఫలం జాతీయ రహదారిపై అతివేగంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. అతివేగం ప్రాణాలను హరించి వేస్తోంది. హైవే పోలీస్ పెట్రోలింగ్ వ్యవస్థ నామమాత్రంగా మారింది. హైవే పెట్రోలింగ్ పోలీసులు అక్కడక్కడ రోడ్డు పక్కన వాహనాలు ఆపి విశ్రాంతి తీసుకుంటున్నారు తప్ప విధి నిర్వహణను అంకితభావంతో నిర్వర్తించడం లేదు. స్పీడ్ సెన్సార్లతో అతివేగంగా వెల్లె వాహనాలను అరికట్టేందుకు అవకాశం ఉన్నా ఆ ప్రయత్నం ఏమాత్రం జరుగడం లేదు. ఉదాహరణగా సోమవారం జాతీయ రహదారిపై జరిగిన స్కార్పియో వాహనం వేగం చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. 120 నుంచి 140 కిలోమీటర్ల వేగంతో ఈ వాహనం వస్తున్నట్లు సమాచారం ఉంది. ఇలా వేగంగా వెళ్లి వాహనాలను ముందుగా గుర్తించినట్లయితే రహదారి పైనే ఉన్న పోలీస్ స్టేషన్లో అప్రమత్తం చేసి ఇలాంటి వాహనాల దూకుడు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదు .ఫలితంగానే అతివేగంతో ప్రయాణించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నామ మాత్రం పెనాల్టీలతో ప్రమాదాలను ఎలా అరికడతారు. ఇకనైనా పోలీసు ఉన్నతాధికారులు అతివేగంగా వచ్చే వాహనాలను నియంత్రించే వ్యవస్థను పక్కాగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి.

**కలకడ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

అనుమానస్పదంగా వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ ఆరుపెంట దిన్నె సమీపంలో ఉన్న దాసిరెడ్డిగారిపల్లెకు చెందిన ఆదిలక్ష్మి( 76) మృతి చెందినట్లు స్థానికులు కలకడ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురునాథకు సమాచారం అందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సీఐ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పూర్వాపరాలు ఆరా తీసినట్టు తెలిపారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఆదిలక్ష్మికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నట్లు స్థానికులు తెలిపామన్నారు. అయితే మృతురాలు శనివారం సాయంత్రం గ్రామస్తులతో మాట్లాడిందని అనంతరం శనివారం రాత్రి నుండి సోమవారం వరకు బయట కనిపించకపోవడంతో గ్రామస్తులకు అనుమానం వచ్చి తన మరిది రమణారెడ్డి కి సమాచారం అందించినట్లు తెలిపారు. పక్క ఊర్లో ఉన్న తన మరిది రమణారెడ్డి వచ్చి చూడగా ఇంటి లోపల వాసన వస్తున్నట్లు గుర్తించి తలుపులు బద్దలు కొట్టి లోపల చూడగా వంటగదిలో మృతి చెందినట్లు గుర్తించినట్లు తెలిపారు తనంతట తానే మృతి చెందిందా లేక ఎవరైనా చంపారా అన్న కోణంలో ఆరాతీస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతురాలు ఉరివేసుకొని ఉంటే అలా కింద పడి ఉండేది కాదని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చంపి ఉరివేసినట్లు సృష్టించినట్లు ఉందని సీఐ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు ద్వారకానాథరెడ్డి బెంగళూరులో కాపురం ఉంటున్నాడని తెలిపారు కుమారుడిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## హక్కుల స్ఫూర్తి ప్రధాత డా.బీఆర్ అంబేద్కర్

**జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పీడిత వర్గాల హక్కుల స్ఫూర్తి ప్రధాత భరత జాతి ముద్దుబిడ్డ నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవరం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మరియు కడప పార్లమెంటు అభ్యర్థి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏపీ జెన్‌కో ఆర్టీపీపీ ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సాల్మన్ మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం అంటరానితనం, సామాజిక వివక్షతల నిర్మూలనకై తన జీవితాంతం పోరాడిన విప్లవ యోధుడని ఆయన ఆశయ సాధనకు ప్రతి నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం దళితులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు, కార్మికుల హక్కుల కోసం కుల, మత రహిత ఆధునిక సమాజం కోసం పరితపించారని రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంత కాలం పదిలంగా ఉంటుందని కొనియాడారు.

## సీతారాముల కల్యాణమే... లోక కళ్యాణం

**టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు**



కొలిమి వీధి సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న జగన్ మోహన్ రాజు

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

సీతారాముల కళ్యాణం అంటేనే లోక కళ్యాణం అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. దేశంలో రాముడు లేని ఊరు లేదంటారని, సీతారాముల కళ్యాణం చూసినా విన్నా అంతకంటే పుణ్యం మరొకటి ఉండదనేది పురాణాల ద్వారా తెలిసిన సత్యం అందుకే సీతారాముల కళ్యాణం ఎక్కడ జరిగిన లోక కళ్యాణార్థమే జరిగిందని చెబుతారని అన్నారు. సోమవారం రాజంపేట పట్టణం కొలిమి వీధి, శవన వారి పల్లి లో ఆలయ కమిటీ ల ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సీతారాముల కల్యాణాల్లో పాల్గొన్నారు. శవవారిపల్లెలోఅనంతరం సీతారాముల ఆశీర్వాదం తీసుకొని ఆలయ పూజారి , తెలుగు తమ్ముళ్ల గ్రామస్తులు చమర్తిని దృశ్యాలువాతో గజమాలతో సన్మానించారు. రాజంపేట టౌన్ కొలిమి వీధి 19వ వార్డు సీతారాముల కల్యాణ మహోత్సవమునకు హాజరైన చమర్తికి ఆలయ కమిటీ, స్థానిక తెలుగు తమ్ముళ్ల ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు చేయించడం జరిగినది. అనంతరం ఆలయ కమిటీ నేతలు దొంకా సూరి, హరిబాబు, శ్రీనివాసులు చమర్తిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం చమర్తి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్మ సంఘం అధ్యక్షుడు గొల్లపూటి శివ నారాయణ చౌదరి, టీడీపి గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, సర్పంచ్ కోటయ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, ఎస్కే కరీం మందా శ్రీనివాసులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే రోడ్ల విస్తరణ

**ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

రోడ్ల విస్తరణ పనులు చేయడం వల్లనే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని, వాటిని అడ్డుకునే ప్రయత్నం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేయడం ఏమిటని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ప్రశ్నించారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా మాజీ ఎమ్మెల్యే రోడ్లపైకి వచ్చి రోడ్ల వెడల్పును చేయనీయమని చెబుతుండడంతో పాటు, తనను వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారని , రోడ్ల వెడల్పు అనేది ప్రభుత్వం నిబంధనల ప్రకారం చేస్తుందని, కొర్రపాడు రోడ్డు వెడల్పు పనులు రింగ్ రోడ్ వరకు చేస్తామని, ప్రభుత్వం టిడిఆర్ బాండ్లను స్థల యజమానులకు ఇస్తుందని, నష్టపోయిన వారికి ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించనుందని వివరించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులు తన గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కమాల్ బాష, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య, నాయకులు కుతుబుద్దీన్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

## పౌరులందరికీ సామాన హక్కు అంబేద్కర్ ఆశయం

**పీలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**



దేశ పౌరులందరికీ సమాన హక్కు కల్పించడమే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత ఆశయమని వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు అరిపెంట లక్ష్మీ నారాయణ, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్, మండల యువత అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్ తెలిపారు. సోమవారం ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మాలమహానాడు నాయకుల ఆధ్వర్యంలో పీలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే రాజ్యాంగం రచించాడని, రిజర్వేషన్లు కల్పించాడన్న పరిమిత అవగాహనతో మాత్రమే చూస్తున్నారని, ఆయన రచించిన భారత రాజ్యాంగం రాష్ట్రాలు, మైనార్టీలు, కుల నిర్మూలన వంటి గ్రంథాలను అధ్యయనం చేస్తే దేశ భవిష్యత్తు కోసం ఆయన కన్న కలలు ఏంటో అర్థమవుతుందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుంచి 19 వరకు చూస్తే అందులో కుల, మత, భాష, లింగ బేధం లేకుండా పౌరులందరికీ సమాన హక్కులుండాలని కోరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల కార్యవర్గ సభ్యులు అర్పింటి రెడ్డెప్ప, నీలా మనోజ్, తుమ్మల రవిచంద్ర, చిరంజీవి, తుమ్మల రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### బాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుక

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి పురస్కరించుకుని సోమవారం పీలేరు పట్టణంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా నాయకుడు ముల్లంగి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాస్ రాష్ట్ర నేత, అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, ఎన్.టి.యు రాష్ట్ర కార్యదర్శి తాడిపర్తి గంగాధర్ బాస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక నేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్. 18 సంవత్సరాల నిండిన ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలియజేశారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు గుండ్లూరి రవీంద్ర, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఆరుమడకల నాగరాజ, పల్లెపోగు హరినాథ, ముల్లంగి గురవయ్య, రాంబాబు, సంది పాగు రామకృష్ణ, వీరయ్య, గురునాథ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులతో వినియోగదారులకు ఇక్కట్లు

**బిల్లులో పనిచేయని స్కానింగ్ బార్‌కోడ్... పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు**

**మదనపల్లె ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**




విద్యుత్ బిల్లులు చెల్లింపుల్లో స్కానింగ్ బార్‌కోడ్ పనిచేయకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినెల మొదటివారంలో విద్యుత్ బిల్లులకు సంబంధించి ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో మీటర్లలో రీడింగ్ చూసి బిల్లులు అందజేశారు. గడువు లోపు బిల్లులు చెల్లించేలా బిల్లుల్లో తేదిలను ఖరారు చేస్తారు. దాంతో పాటు స్కానింగ్ బార్‌కోడును ముద్రించడం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఫోన్‌పే ద్వారా విద్యుత్ బిల్లులను వినియోగదారులు చెల్లించేవారు. ఈ రెండు నెలల నుంచి విద్యుత్ బిల్లుల్లోనే స్కానింగ్ బార్‌కోడ్‌ద్వారా చెల్లించాలని ట్రాన్స్‌కో అధికారులు పేర్కొన్నారు. అయితే ఆ బిల్లుల్లో ఉన్న స్కానింగ్ కోడ్‌పనిచేయకపోవడంతో బిల్లులు చెల్లించేందుకు వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తెచ్చినా ప్రయోజనం లేకుండా పోతోందంటూ వినియోగదారులు వాపోతున్నారు. మీ సేవల ద్వారా బిల్లులు చెల్లిస్తే వారికి కమీషన్ చెల్లించాల్సి ఉంటుందని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. సకాలంలో బిల్లులు చెల్లించకపోతే అపరాద రుసుంతో పాటు చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించకపోతే ట్రాన్స్‌కో అధికారులు విద్యుత్ కనెక్షన్‌లను కట్ చేస్తున్నారు. చేసేదిమి లేక విద్యుత్ వినియోగదారులు మీ సేవలను, ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంకు బిల్లులు చెల్లించేందుకు క్యూ కడుతున్నారు. ఇన్నాళ్ళు సులభతరంగా ఇంటివద్దే ఫోన్‌పే ద్వారా బిల్లులు చెల్లించే వినియోగదారులు ప్రస్తుతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. విద్యుత్ బిల్లులో స్కానింగ్ ముద్ర సక్రమంగా పడకపోవడం వల్లే స్కానింగ్‌బార్‌కోడు పనిచేయకపోతోందని పలువురు చెబుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు ఇకనైనా స్పందించి విద్యుత్ బిల్లులు చెల్లింపుల్లో వినియోగదారులకు ఫోన్‌పే ద్వారానే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పంతగాని:

**రైల్వేకోడూరు ఏప్రిల్ 14 ప్రభాత వార్త...**

రైల్వే కోడూరు పట్టణంలోని రంగనాయకులపేటలో సోమవారం అత్యంత వైభవంగా శ్రీరామ నవమి మహోత్సవాల్లో రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పాల్గొని స్వామివారి ప్రసాదాలను స్వీకరించి భక్తులతో కొద్దిసేపు ముచ్చటించారు. బాల్య దశ నుంచి శ్రీరామనవమి వేడుకలలో పాల్గొనడం ఆనవాయితీగా ఉందని తనకు ఉత్సవాలంటేనే ఎంతో ప్రీతి ప్రధమని ఆయన అన్నారు. అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణల విగ్రహాలను ఊరేగిస్తూ పంతగాని నరసింహ ప్రసాద్ ను రక రకాల రంగులతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో మల్లెం హేమంత్, సూర్య ప్రకాష్ నాయుడు, కస్తూరి దినేష్ నాయుడు మస్తాన్ తో పాటు టిడిపికి చెందిన యువత పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ KONNECT 2K25






కె.ఎస్.ఆర్.ఎం. ఇంజినీరింగ్ కళాశాల (A, నిర్వహించిన జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ Konnect 225 కలశాల ఆవరణలో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకకు విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.ఎస్.ఎస్.మూర్తి తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన కృష్ణారెడ్డి, IES, చీఫ్ ఇంజనీర్, సౌత్ సెంట్రల్ రైల్వే వారు మాట్లాడుతూ, "భవిష్యత్తు టెక్నాలజీ ఆధారితమైంది. విద్యార్థులు తమ లోని ఆవిష్కరణ సామర్థ్యాన్ని పెంపొందించుకొని, పరిశ్రమలకు తగినవారుగా తీర్చిదిద్దుకోవాలి" అని సూచించారు. ప్రొఫెసర్ కె. సుబ్బరంగయ్య, డైరెక్టర్ హెడ్, వేదా ఐఐటి, "ఇలాంటి ఫెస్టివల్స్ విద్యార్థుల్లో లీడర్ షిప్, టీమ్ వర్క్ మరియు సాంకేతిక నైపుణ్యాల కలయికకు ఒక వేదికగా నిలుస్తాయి. ఈ తరహా ప్రయోజనాలను గమనించి ప్రతి విద్యార్థి పాల్గొనాలి. గౌరవ అతిథిగా కె. రాజేశ్వరి, కారస్పాండెంట్, కార్యదర్శి కోశాధికారి "మహిళలు సైతం టెక్నికల్ రంగాల్లో ముందుకు రావాలి. ఈ ఫెస్ట్ ద్వారా వారు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశాన్ని కల్పించుకోవచ్చు" అని పేర్కొన్నారు. కందుల మదన్ మోహన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్, మాట్లాడుతు "ఈ కాలం విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఒక ఆయుధంగా ఉండాలి, కళాశాల అందిస్తున్న ఈ వేదిక ద్వారా వారు నైపుణ్యాల్లో దూసుకెళ్లాలి" అని సూచించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, మాట్లాడుతు కెయస్‌ఆర్‌ఎం విద్యార్థులకు సాంకేతిక, సాంస్కృతిక మరియు వ్యక్తిత్వ అభివృద్ధికి అన్ని అవకాశాలు కల్పిస్తుంది. విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, వాస్తవ జీవనానికి అనుగుణంగా ఉండాలి. Konnect 225 వంటి ఫెస్టివల్స్ విద్యార్థుల సృజనాత్మకతను వెలుగులోకి తేవడానికి అత్యుత్తమ వేదిక అన్నారు. మా కళాశాల ప్రాంగణంలో పరిశోధన, ప్రయోగశాలల్లో ప్రయోగాలు నిర్వహించే సౌకర్యాలను కల్పిస్తు, విద్యా రంగానికి మద్దతు ఇవ్వడమేకాక, అవసరంలో ఉన్నవారికి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులైన ఎం. నాగరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టిటిడి తిరుపతి, డి. లక్ష్మీపతి, డివిజినల్ ఇంజనీర్ (ఆపరేషన్స్), ఏపీఎస్పీడీసీఎల్, రాయచోటి, బి. వినోద్ కుమార్ రెడ్డి, డేటా సైన్స్ లీడ్, బోయింగ్ ఇండియా, బెంగళూరు, ఎస్. ఆదినారాయణరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఆకాశ వాణి, కడప, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎన్ ప్రసాద్, కన్వీనర్ డాక్టర్ చీపటి కుమార్ రెడ్డి మరియు భోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రికి ఆదరణ చూడలేకే...

**రాయచోటి ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



రాష్ట్ర మంత్రి మండిపల్లి, రాంప్రసాద్ రెడ్డికి ప్రజలలో వస్తున్న స్పందన ను చూడలేక మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు డివిటి పద్మ యాదవ్ అన్నారు. ఆమె సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మీకు జరిగిన అన్యాయానికి మంత్రి కుటుంబ సభ్యుల పై ఆరోపణలు చేయడం తగదని, రమేష్ రెడ్డి పై టిడిపి మహిళా సంగం ధ్వజమె త్తారు. మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి నియోజవర్గం లో చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే అక్కసుతోనే మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా మంత్రి మండిపల్లెపై ఆరోపణలు చేయడం మానుకొని గ్రామాల్లో కావలసిన అభివృద్ధి సంక్షేమం పై దృష్టి సారించి ప్రజలకు కావలసిన సేవా కార్యక్రమాలు చేపట్టి నట్లయితే ప్రజలలో తమకు కూడా గుర్తింపు ఉంటుందన్నారు. ఆమెతో పాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు

**పులివెందుల,ఏప్రిల్14,ప్రభాత వార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజకీయ నాయకులు,వివిధ రంగాల ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు. నియోజకవర్గ పరిధిలో వాడ వాడలా పండుగలా అంబేద్కర్ జన్మదిన వేడుకలు నిర్వ హించారు. పులివెందుల పట్టణం లోని మోర్ సూపర్ మార్కెట్ వద్ద మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణం లోని రమణప్ప సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ సెంటర్ నందు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఏపీ మార్కెట్ డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, పులివెందుల మండల అధ్యక్షులు వై. నవీన్ పులివెందులలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి టీడీపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షుడు మిద్దె మురళి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## మంత్రిపై ఆరోపణలన్నీ అవాస్తవం

**గాలివీడు, ఏప్రిల్ 14(ప్రభాతవార్త):**



మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమని మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి చింతమరెడ్డి వెంకటశివారెడ్డి, రామమోహన్‌నాయుడు, బసయ్య, టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పక్కీరెడ్డిగారిపల్లెలోని కుమార్‌రెడ్డి స్వగృహంలో వారు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రమేష్‌కుమార్‌రెడ్డికి నాలుగు సార్లు టికెట్ ఇచ్చిందని కానీ ఆయన గెలవలేకపోయాడని, సమర్థుడు అయినా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఈసారి అసెంబ్లీ టికెట్ కేటాయించిందని తద్వారా ఆయన ఎన్నికలలో గెలుపొంది మంత్రి కావడం జరిగిందన్నారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను రమేష్‌రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నాడని అందువల్ల మంత్రిపైన అనేక ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భద్రప్పనాయుడు, టీడీపీ నాయకులు రామమోహన్‌నాయుడు, మహబూబ్‌బాషా, ఉదయ్, వెంకటరమణారెడ్డి, బసయ్య, ధర్మారెడ్డి, మల్‌రెడ్డి, సాయినాథరెడ్డి, జూబేర్, అంజి, లోకేశ్వరరెడ్డి, శ్రీకాంత్, సూరి, మహేష్, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 14 నుండి అగ్నిమాపక వారోత్సవాలు:

**రైల్వే కోడూరు ఏప్రిల్ 14 ప్రభాత వార్త...**



రైల్వే కోడూరు పట్టణం లోని ఫైర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అగ్నిమాపక వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అధ్యక్షులు ఎం వి కుమార్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ప్రమాదాలు జరిగిన వెంటనే నివారణ చర్యలు ఏ విధంగా చేపట్టాలో ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోవచ్చని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవికాలంలో ఎక్కువ అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయని చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

**రైల్వే కోడూరు ఏప్రిల్ 14 ప్రభాత వార్త...**

ప్రపంచ విజ్ఞాన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు అన్నారు. సోమవారం 134 అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలును నిర్వహించారు. ఈ సందర్భంగా కే శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా విభాగం అధ్యక్షులు యలగచర్ల శివ ప్రసాద్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ విజ్ఞాన మేధావి అంబేద్కర్ అని వారు కొనియాడారు. అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి అన్నారు. దేశ స్వాతంత్ర అనంతరం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దిన గొప్ప నాయకుడని భారతావనికి రాజ్యాంగాన్ని అందించిన మార్గదర్శికుడు అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగాన్ని నేడు కొన్ని ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, నందాబాల రఘు, కొప్పల శంకరయ్య, మైనార్టీ నాయకులు కోడూరు మస్తాన్ అన్వర్ భాష కరిముల్లా ముజీబ్, బండారు మల్లికార్జున బూంపల్లి నాగరాజా తో పాటు వైసీపీకి చెందిన ప్రముఖులు పాల్గొని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలతో నివాళులర్పించారు.

## విజ్ఞాన వంతులతోనే అభివృద్ధి

**సిద్దవటం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

విజ్ఞానవంతులతోనే సమాజంతో పాటు వ్యక్తిగతంగా అభివృద్ధి సాధించే అవకాశాలు ఉంటాయని అటవీశాఖ సిద్దవటం రేంజ్ అధికారి కళావతి సూచించారు. సోమవారం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిద్దవటం దిగువపేటలో అంబేద్కర్ నేషనల్ విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య, ఉపాధ్యాయ సంఘం నేతలు పోతురాజు సుభాష్‌బాబు, కోటపాటి నరసింహ బాబు, రామచంద్ర, వివిధ సంఘాల ప్రతినిధులు, జల్లి విజయభాస్కర్, పోతురాజు వెంకటేశ్వర ప్రసాద్, కోటపాటి పెంచలయ్య, సువార్తమ్మ, బొమ్మన బోయిన రాజా, వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు సాధనకు కృషి చేయాలి

**కురబలకోట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**


జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సంస్కరణలను, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని కురబలకోట ఎంపిడిఓ గంగయ్య, అంగళ్ళు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డిలు అన్నారు. అంగళ్ళు గ్రామ పంచాయితీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. యువత ఆయన ఆశయసాధనలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ఉదయ్‌కుమార్, విఆర్ఓ ఖాదర్‌బాషా, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఫక్రుల్లాఖాన్, పంచాయితీ సిబ్బంది, నాగరత్న పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్ ప్రఖ్యాతిగాంచిన కుటుంబం

**గాలివీడు, ఏప్రిల్ 14(ప్రభాతవార్త):**



రాష్ట్ర చరిత్రలో ఆర్ఆర్ కుటుంబం ప్రఖ్యాతిగాంచిందని మండల వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కూర్మయగారి రమేష్‌రెడ్డి, నూలివీడు సర్పంచ్ ఉమాపతిరెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ సీనియర్ నాయకులు సత్యారెడ్డి అన్నారు. సోమవారం పక్కరారెడ్డిగారిపల్లెలోని యదుభూషణ్‌రెడ్డి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఆర్‌ఆర్ కుటుంబం గత 60 సంవత్సరాలుగా రాజకీయాల్లో విలువలతో కూడిన రాజకీయాలు చేసిందే తప్ప విలువలు లేని రాజకీయాలు చేయలేదని అటువంటి కుటుంబం మీద అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. దాదాపు 25 సంవత్సరాలు రమేష్‌రెడ్డి టీడీపీకి చేసిన సేవలను రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. అటువంటి కుటుంబం నిందారోపణలు చేయడం సమంజసం కాదని తెలిపారు. ఎంతో మంది ఆర్‌ఆర్ కుటుంబంతో రాజకీయంగా లబ్దిపొందారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ జనరల్ సెక్రటరీ చిన్నావుల చిన నపరెడ్డి, మైనార్టీ నాయకులు జాఫర్, వైఎస్‌ఆర్‌సీపీ యువ నాయకులు రెడ్డికుమార్, వినోద్, పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నిమ్మనపల్లె,, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సంస్కరణలను, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణభద్దులు కావాలని నిమ్మనపల్లెలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సోమవారం అన్నారు. నిమ్మనపల్లెలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన సూచించిన మార్గాలను పాలకులు, మార్గదర్శకులుగా నిర్ణయాలు ప్రతిపాదించి సమాజ ప్రగతికి సోపానాలుగా నిలిచాయన్నారు. యువత ఆయన ఆశయసాధనలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డప్పరెడ్డి, మాజీ పార్టీ మండల అధ్యక్షులు రాజన్న, మాజీ సర్పంచ్ శ్రీరాములు, అంబేద్కర్ మండల నాయకులు సహదేవ, మాణిక్యం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎన్‌ఆర్ కళాశాల వార్షికోత్సవం

**పీలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

పీలేరు పట్టణంలోని సిఎన్‌ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సిఎన్‌ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల 22వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు ప్రీమియర్ అకాడమీ కాంపిటేటివ్ ట్రైనర్ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈయన గత నాలుగు నెలలుగా సిఎన్‌ఆర్ కాలేజీలో కాంపిటీటివ్ స్కిల్స్ లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. లావణ్య మాట్లాడుతూ 202425 విద్యా సంవత్సరం అకాడమిక్ రిపోర్ట్ ప్రజెంట్ చేశారు. అలాగే ఈ సంవత్సరం స్వయం ద్వారా పేరుపొందినటువంటి ఐఐటి ఐఐఎం దిగ్గజ విద్యాసంస్థల ద్వారా సర్టిఫికెట్లు పొందాలని తెలిపారు.

## బీ ఎన్ ఆర్ సాగర్‌కు జాతీయ ఉత్కృష్ట సేవా పురస్కార్

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**




స్వరాజ్య భూషణ్, మరాఠా రత్న ఎం కే బీ ఎన్ ఆర్ సాగర్‌కు జాతీయ ఉత్కృష్ట సేవా పురస్కార్ సందర్భంగా రాష్ట్రీయ మరాఠా సేవా సంఘ్ ఆధ్వర్యంలో బద్వేలులో ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ మరాఠా సేవా సంఘ్ దక్షిణ భారతదేశ జాతీయ కార్యాధ్యక్షులు డా. సోపాన్ క్షీర సాగర్, జాతీయ ఉపాధ్యక్షులు సంతోష్ థాకరే, కళారత్న గొల్లపల్లి జయన్న, డా. క్రాంతి కుమార్, యాదవ్ ఝాన్సీ బాయి,కాలే మణి కిరణ్, బద్వేలు మరాఠా అసోషియేషన్ బంధువులు, బద్వేలు ఫ్రెండ్స్ అసోషియేషన్ మిత్రులు, చిన్ననాటి మిత్రులైన సురేష్, సుధాకర్. నాగేంద్ర, డా. పెంచలయ్య మొదలగు ప్రముఖులు సాగర్‌ను సత్కరించారు.

## వీరభద్ర స్వామికి విశేష పూజలు

**చాపాడు. ఏప్రిల్ 14. ప్రభాతవార్త**

అల్లాడుపల్లి శ్రీ వీరభద్రస్వామికి సోమవారంఅర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకములు నిర్వహించారు. ప్రతిసోమవారం, స్వామిదర్శనం కోసం, ఇతర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలోఉదయం ఆల్పాహారంతోపాటు, అన్నప్రాసధ వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు నారాయణ యాదవ్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న కారు ఇరువురికి గాయాలు

**పుల్లంపేట: ఏప్రిల్ 14 ( ప్రభాతవార్త)**

పుల్లంపేట మండలం కడప తిరుపతి హైవేలో అటవీ శాఖనర్సరీకి సమీపంలో కారు చెట్టును ఢీకొనడంతో డ్రైవర్ తో సహా ముగ్గురికి స్వల్ప గాయాలయి తిరుపతి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం ఇది. వివరాలు ఇలా ఉన్నాయి.తిరుపతి నుంచి పుల్లంపేట మండలం అనంతయ్యగారి పల్లెకు సోమవారం మధ్యాహ్నం పైన వెళుతున్న39 విసి 32 56 నెంబర్ గల టయోటా కారు కొద్దిసేపట్లో స్వగ్రాగమం చేరుకునే సమయంలోనే ప్రమాదానికి గురి అయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ప్రసాద్ తో పాటు అందులో ప్రయాణిస్తున్న ప్రభావతమ్మ మరొకరికి తీవ్ర గాయాలైనట్లు ఆ గ్రామస్తులు ద్వారా తెలిసింది. ఈ కారు డ్రైవర్ గత రాత్రి చెన్నై బాడుగకు వెళ్లి తిరిగి వచ్చి మరల తిరుపతికి పోయి రావడం వల్ల అలసి పోయి కన్ను మూయడంతో నిద్రకారణం వల్ల హైవే పక్కన ఉన్న చెట్టు ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందనేది ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తిరుపతిలోని ప్రైవేటు ఆసుపత్రికి గాయాలైన వారందరినీ తరలించారు వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారుగా తెలుస్తోంది. ప్రభావతమ్మ ను తిరుపతి ఆసుపత్రిలో పరీక్షలు నిమిత్తం తీసుకొని పోయి తిరిగి వచ్చే సమయంలో ఈ విధంగా జరగడం పట్ల ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లింపు

**పీలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పీలేరు మండలంలో గత సంవత్సరం జరిగిన ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సోమవారం పంట నష్టం పరిహారం చెక్కులు చేశారు. మండలంలోని అగ్రహారం, కాకులారంపల్లి గ్రామాల్లో 20 ఏనుగుల గుంపు సంచరించి పంట పొలాలు ధ్వంసం చేసి, బందార్లపల్లె రైతు రాజారెడ్డిని తొక్కి చంపిన ఘటనలో మృతుడి కుటుంబానికి యుద్ధప్రాతి పదికన పరిహారం అందించి పరామర్శించిన విషయం పాఠకులకు విధితమే. అటవీ శాఖ అధికారులతో కలసి కలికిరి నగిరిపల్లిలో శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వారి స్వగృహంలో సోమవారం సాయంత్రం పంట నష్ట పోయిన రైతులు 11 మందికి మంజూరైన రూ.1,16,000లు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు, ఎఫ్ఎస్ఓ సుధాకర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

**పీలేరు, కె.వి పల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త ;**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని పీలేరు ఎమ్మార్పిఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను పీలేరు, కె.వి పల్లి మండలాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని పుష్ప పల్లకిపై ఏర్పాటు చేసి భాజా భజంత్రీల నడుమ గవర్నమిట్ట ఎల్లమ్మ గుడి వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగ, ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, ఎంఎస్పి సీనియర్ నాయకులు కె.వి పల్లి మండలం ఇన్చార్జులు వెంకటా చలపతి, అంజి, శ్రీరాములు, విజయ భాస్కర, వెంకటరమణ, ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ రాము, చరణ్ కుమార్, యువ నాయకులు రాజేష్, అంజి, భాస్కర తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్.

**కలకడ ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని మాల మహానాడు ఐక్యవేదిక మండల అధ్యక్షులు రెడ్డి కిషోర్, మాల మహానాడు ఉపాధ్యక్షులు నటరాజ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన కలకడ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణములో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి కేకులు కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం సమావేశానికి వచ్చిన వారికి మిఠాయిలు, అరటిపళ్ళు, మజ్జిగ ప్యాకెట్లు పంచి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**జమ్మలమడుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ పి.నాగేశ్వరరెడ్డి, రోటరీ క్లబ్ సెక్రటరీ బి.శ్రీనివాసులు మరియు రోటరీ సభ్యులు కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినట్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పాల నాగేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ముద్దనూరు మండల వ్యవసాయాధికారి రోటరీ క్లబ్ సభ్యుడు మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత సంఘ సంస్కర్త, అధ్యాపకుడు అయిన డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని సమాజంలో కుల వివక్షకు తావు లేకుండా అలాగే ప్రతి ఒక్కరూ సమాన హక్కులు కలిగి ఉండి సమ న్యాయంతో జీవించేలా ఆయన చేసిన సేవలను కొనియాడారు. సమాజం పట్ల, ప్రజల కోసం ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్ మాట్లాడుతూ ప్రతి నిత్యం సమాజం కోసం ఆయన చేసిన సేవలను అందరూ కొనియాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు సంజీవ రాయుడు, శ్రీనివాసులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెండ్లిమర్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

ఎంపీడీవో కార్యాలయంలో డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వక్తలు ఆయన గొప్పదనాన్ని వివరించి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు గంగిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ సభ్యులు చంద్రాయుడు, టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, పెండ్లిమర్రి సర్పంచ్ నాగమల్లారెడ్డి, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత అంబేద్కర్

**బద్వేలు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని నియోజకవర్గ టిడిపి యువ నాయకులు వితేష్ రెడ్డి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడైన డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు టిడిపి కట్టుబడి ఉంది

**బద్వేలు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, మహిళల సాధికారతను ప్రోత్సహించే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని బద్వేల్ టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం స్థానిక వీరారెడ్డి కళాశాలలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా తరగతులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన, సామాజికంగా ప్రభావితమైన మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన గౌరవనీయ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఉచిత శిక్షణ తరగతులను ఓ అవకాశంగా మలుచుకొని, ప్రతి మహిళ తన స్వశక్తితో ఎదగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## అంబేద్కర్ సేవలు ఎనలేనివి

**బద్వేలు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



డా.బి.ఆర్.అంబేద్కర్ ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన గొప్ప దార్శనికుడు అని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా కె.వెంకట సుబ్బారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సోమవారం కళాశాలలో యన్.యస్.యస్.ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న ఒక దళిత కుటుంబంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించారు.విదేశాల్లో ఎకనామిక్స్ లో డాక్టరేట్ పొందిన మొదటి భారతీయుడు. ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్. సమన్వయకర్తలు డా.యం.దొరస్వామి నాయక్ సి.హెచ్. ఈశ్వరయ్య జి.రవీంద్ర రెడ్డి, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.

**బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ఆయన ఆశయాలు కొనసాగిద్దామని సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ సముదాయాల దగ్గర నున్న అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలవేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు పెద్ది రెడ్డి చంద్రఓబుల్ రెడ్డి, యం.ఆర్.పి.ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్ రావు, సోమిరెడ్డి నారాయణ, చలపతి,అంకిరెడ్డి, జగన్ ప్రిన్స్ పాల్ ముడ్డపాటి చంద్రశేఖర్,ఎస్ఎఫ్ఐ నాయకులు రాజశేఖర్‌లు మాట్లాడుతూ నాడు భారత స్వాతంత్రానంతరం రాజ్యాంగ ఫలాలు బడుగు బలహీన వర్గాలు అందరికీ అందాలనే లక్ష్యంతో రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మల్లికార్జున, రాధకృష్ణ, సూర్య నారాయణ,ఏఎస్పై గురప్ప, పోలీస్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు

## ఆదర్శ మూర్తి అంబేద్కర్

**వేంపల్లె.. ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

ఆదర్శ మూర్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని మండలటీడీపీ ఇంచార్జి రఘునాథ్‌రెడ్డి పెరకున్నారు రాజ్యాంగ నిర్మాత,భారత రత్న, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు చిత్ర పటాన్ని పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు... ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ట్రాఫిక్ సీఐ హాజీ వల్లి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అంబేద్కర్ జీ విత తద్వారా పేదరికం తోనే మరణించడం క్షమించరాని తప్పు అని,ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మునిరెడ్డి ఫైనాన్స్ మైనారిటీ మాజి డైరెక్టర్ షబ్బీర్ మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వల్లీ వేమకుమార్. భాస్కర్, పాపిరెడ్డి మొహమ్మద్ యాసీన్,రిటైర్డ్ టీచర్ రాజా రత్నం, నాగన్న. జనసేన సీనియర్ నేత రవి, ఈశ్వరయ్య, ఫయాజ్, జబిల్లాహ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభకు నిలువెత్తు నిదర్శనం అంబేద్కర్

**వేంపల్లి: ఏప్రిల్ 14 (ప్రభాత వార్త)**



రాజ్యాంగ పరిరక్షణే నేటి ప్రతి భారతీయుని కర్తవ్యమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో స్వర్గీయ అంబేద్కర్ 134 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వయం కృషి,స్వీయ ప్రతిభతో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం కులాంతర వివాహాలను ఆయన ప్రోత్సహించారు. ఆయన సారథ్యం లో రచింపబడిన భారత రాజ్యాంగ సౌధం ప్రజా స్వామ్యం,లౌకిక వాదం, సామ్యవాదం, గణతంత్ర రాజ్యం అనబడే నాల్గు స్థంభాల మీద,న్యాయం, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం అనబడే నాల్గు దూలాల మీద నిర్మించబడింది. కాబట్టి భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి భారతీయుడు అంబేద్కర్ సాక్షిగా అంకితం, కావాలని తులసి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న,నాగ రాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

పెనగలూరు,ఏప్రిల్, 14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం మండలంలోని పలు ప్రాంతాలలో దళితులు, దళిత సంఘాలు, ఇతర సామాజిక వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఎగువ సిద్ధవరం సమీపంలోని తన ఫామ్ హౌస్ లో మాజీ మిలటరీ ఉద్యోగి ఈ జీవరత్నం ఆయన సతీమణి జీవరత్నమ్మల అధ్యక్షతన దళిత నాయకులు ఘనంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జీవరత్నం మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు భా వితరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. మండల అంబేద్కర్ మిషన్ అధ్యక్షుడు ఎర్రబల్లి రవీంద్ర, హరికి సుబ్బరాయుడు, వై గురు మహేంద్ర, ఐకెపి ఆనిమేటర్ వై పుష్పలత, రేవూరి కృష్ణయ్య, ఈరి భాస్కర్, రవి, మాజీ వీఆర్ఓ నరసింహులు, ఆర్ బాలకృష్ణ, తేజ, పాండురంగయ్య, సాంబ, కొండ, పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎస్సీ హాస్టల్ వార్డెన్ హరికృష్ణ తన సిబ్బందితో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

తంబళ్లపల్లె ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః



సమాజంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిదాయకమని ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటా మల్లికార్జున కొనియాడారు. సోమవారం అంబేద్కర్ 135వ జయంతి మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాస్ రోడ్లో నిలువెత్తు అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోపిదిన్నె మల్లికార్జున, జగదీష్, మారప్ప, లక్ష్మయ్య, బొజ్జప్ప, వెంకటప్ప, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బిజెపి అధ్యక్షుడు రమణ, శంకర్ రెడ్డి, సిద్దమ్మ,కొటాల శివకుమార్, సోమశేఖర్, పురుషోత్తం, వీరాంజనేయులు, నరసింహులు, కాలా నారాయణ, జైపాల్ నాయుడు, వీరభద్ర, మధు, టైలర్ రెడ్డప్ప, జయరాం రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, కొటాల రాజన్న, ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

లక్కిరెడ్డిపల్లె; ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అగ్నిప్రబాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రవీంద్ర పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రము నందు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ముఖ్య అతిధిగా లక్కిరెడ్డి పల్లి సబ్ ఇన్స్పెక్టర్. రవీంద్ర ముందుగా అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముందుగా అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారికి కి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవేలు ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని పొలాలు గట్టున వంట గ్యాస్ విద్యుత్తు వీటి పైన అవగాహన కలిగి ఉండాలన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి

చిన్నమండెం ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజును అంబేద్కర్ జయంతిగా, భారత రాజ్యాంగ పితామహుడిని గుర్తు చేసుకునే రోజుగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. ఆయన జయంతి సంద్భంగా ఆయన లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి చిన్నమండెం మండల అధ్యక్ష, కార్యదర్శులు పండరయ్య, సుధాకర్, నాయకులు పెద్ద గంగయ్య,శ్రీనివాసులు,వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :




మాల మహానాడు చెన్నయ్య వర్గం జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచ నాగమల్లేశ్వరి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం అక్కడ ఉన్నటువంటి రోగులకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేష్ఠది భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త ప్రపంచ మేధావి అయినటువంటి దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున ప్రొద్దుటూరు నందు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల మధ్య జరపడం ఎంతో సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ ఆనంద్ బాబు, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు రాజేష్. ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు జె పవన్, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షుడు జే స్వరూప్, అహరోన్, సన్నా, రామ్, అరుణ్, రాబర్ట్ రాజు, శివ, వెంకటనాగేంద్ర ఘన నివాళి అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



ఆదర్శ మాలల ఐక్యవేదిక కడప జిల్లా అధ్యక్షుడు అబ్బద్ది డేవిడ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణం లోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం పబ్బద్ది డేవిడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిలిచిపోవడం చాలా ఆనందదాయమకం అంటూ ఆయన అడుగుజాడలలో నడుద్దామని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ముందుకు పోదామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మాలల ఐక్యవేదిక కడప జిల్లా అధ్యక్షులు పెబ్బద్ది డేవిడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ బాబు, కే ప్రసన్నకుమార్, కే కుమార్, కే దాస్,బి సామ్యూల్, కే సురేష్, డి బాబు, బి ఓబులేష్, పి పండు, బి మోష, బి రాజేష్, బి జాన్, బి మైకేల్, కే చరణ్, కే లుక, కే అశోక్, కే కిషోర్, డి ప్రసాద్, బి తిమోతి, బి చందు, కె ప్రతాప్, మర్రి శేఖర్, రాజేంద్ర, అరుణ్, వంశీధర్, రాజా, పుల్లయ్య, ప్రకాశం, ప్రసన్న, సామెల్, చంటి, దావీద్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

సుండుపల్లి, ఏప్రిల్ 14, ప్రభాత్ వార్త:



మండల పరిధిలోని స్థానిక బస్టాండ్‌లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన 134 గా జయంతి వేడుకలను ప్రజా సంఘాలు, బిజెపి, టిడిపి నేతలు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రజా సంఘాల అధ్యక్షులు బండి సుబ్బరామయ్య తెలిపారు. వివిధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంతో వీధుల వెంట ఊరేగింపుగా వచ్చి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు శివరామనాయుడు, తిమ్మసముద్రం మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, మండల ఎస్సీ టిడిపి నాయకుడు చంద్రమోళి, బీసీ నాయకుడు రమణయ్య, బిజెపి మండల అధ్యక్షుడు రమణ గౌడ్, ప్రజాల సంఘాల నాయకులు బండి ఈశ్వర్, కెవి రమణయ్య, నాగరాజా, వెంకటరమణ, ప్రదీప్, ఎమ్మార్పీఎస్ నాయకులు వీరనాగయ్య నాగలక్ష్మి మాతయ్య రాజా ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## అందరివాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ప్రొద్దుటూరు పట్టణం పాత బస్టాండు దగ్గరగల అంభేద్కర్ విగ్రహానికి రామాపురం మోష, పూసల చిన్న ఓబన్న, మోహన్ ఆధ్వర్యంలో గజమాల వేషి ఘణంగా సత్కరించారు. ఈ సందర్భంగా మోష అంబేద్కర్ ఆశయాలను ఘనంగాకొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు శ్రీధర్,సామ్యూల్,ఎం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :




స్థానిక స్వయం సేవక్ రోడ్డులోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవి రమణారెడ్డి మాట్లాడుతూ భారతదేశం లాంటి పెద్ద దేశానికి రాజ్యాంగ రచించే గురుతర బాధ్యతను డాక్టర్ అంబేద్కర్ మీద పెట్టారంటే ఆయన ఆయన మీద నమ్మకం అలాంటిదని, ఆయన అన్ని కులలాల వారు మతాలవారు సమానంగా ఉండాలని చెప్పేవాడన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ ప్రెసిడెంట్ గంగాధర్, డివిజన్ ప్రెసిడెంట్ వెంకటరాముడు, అసిస్టెంట్ డివిజన్ ప్రెసిడెంట్ ఓబన్న, అసిస్టెంట్ డివిజన్ సెక్రెటరీ శ్రీనివాసులు, ఫోర్ మన్ మాధవ, నాగేశ్వరరావు, పరశురాం, గంగయ్య, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ముద్దనూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:




పట్టణ పరిధిలోని మండల అభివృద్ధి కార్యాలయం, మేజర్ పంచాయతీ కార్యాలయం, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయా ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో ముకుందారెడ్డి, మేజర్ పంచాయతీ ఈవో లక్ష్మీనరసింహులు, సర్పంచ్ బోనం సరళ, సీఐ దస్తగిరి, ఎస్సై మైనుద్దీన్ తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్

కడప కార్పొరేషన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదర్శ ప్రాయులని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేవీ రమణ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 జయంతి సందర్భంగా కడపలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్, కడప అంబేద్కర్ రిస్టులు, విద్యార్థి సంఘ నాయకులు సంయుక్తంగా కడప స్టేట్ గెస్ట్ హౌస్ నుంచి ఆర్టిసి బస్టాండ్ అంబేద్కర్ వరకు జై భీమ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని, భారత్ దేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించినటువంటి గొప్ప మహోన్నతమైనటువంటి వ్యక్తి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేవీ రమణ, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాబుమోజస్, గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు వై రాజశేఖర్, జనరల్ సెక్రెటరీ అనిల్ కుమార్, ఉద్యోగ సంఘ నాయకులు రాజన్న, వేణుగోపాల్, డాక్టర్ గురువయ్య, డాక్టర్ సుబ్బరాయుడు, డాక్టర్ దాము, నాగరాజు, గరుడయ్య, గుర్రాలు గోపాల్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పెద్దమండెం ఏప్రిల్ 14 ప్రభాత వార్త



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం పెద్ద మండలంలో భారతీయ అంబేద్కర్ సేన అధికార ప్రతినిధి ముత్యాల మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాసిల్దార్ సయ్యద్ అహమద్ ఎంపీడీవో శ్రీధర్ ఎంఈఓ రామకృష్ణ పాల్గొన్నారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తహసిల్దార్ సయ్యద్ అహమ నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆర్థికవేత్త రాజ నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ రూపశిల్పి బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వారి అభివృద్ధికి కృషిచేసిన సమసమాన స్మృతికుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనే కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగరాజా గంగప్ప రామచంద్ర వేమయ్య ప్రకాష్ సుధాకర అశోక్ సూరి తదితరు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిలో పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు

## చంద్రశేఖర్‌స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రామసముద్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని దిగువపేటలో వెలసిన పురాతన శ్రీ చంద్రశేఖర్ ఆలయంలో సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి ఘనంగా పూజలు నిర్వహించారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు

ముద్దనూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక పట్టణంలోని వైయస్సార్సీపి పార్టీ కార్యాలయావరణలో వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు రామాంజనేయ రెడ్డి, వెంకట రెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

పోరుమామిళ్ల మండలంలో అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ ఆశయ సాధన సేవాసమితి ఆధ్వర్యంలో .ప్రజా సంఘాల నాయకులతో పోరుమామిళ్ల మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా మరి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీతో వందల సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం సందర్భంగా కోలాటంతో సభా ప్రాంగణంలో దిగ్విజయంగా విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధా కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి, ముత్యాల ప్రసాద్ రావు, రాష్ట్ర ఎంఈఎఫ్ అధ్యక్షులు. ఓబులాపురం శోభన్ కుమార్ . హెడ్మాస్టర్ తి రీ వీధి జయరాములు, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఉపాధ్యక్షులు లక్కినేని మల్లికార్జున, రిటైర్డ్ టీచర్ దళిత సీనియర్ నాయకులు జాకోబ్, దళిత నాయకుడు రాయపాటి బాలయ్య, ఎంబడి ఈశ్వర్ ఓబులేసు,టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్సీ సెల్ ముత్యాల చిన్న రాయుడు. ఆర్ పాపయ్య, నాగరసరి రాజశేఖర్, జయ రాములు టీచర్. డాక్టర్ మునయ్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సి భాష, ఇండ్ల రామసుబ్బయ్య, విజయ రాములు, భాస్కర్, టీచర్ భోజన సదుపాయాలు ఏర్పాటు చాటకొండు ముత్యాల చెన్న రాయుడు. జక్కుల కిరణ్ మాల మహానాడు మండల అధ్యక్షులు విద్యా ఉపాధ్యాయ కార్మిక సంఘం నాయకులు పిడుగు రవి లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గొప్ప దార్శనికుడు

పోరుమామిళ్ల రూరల్, ఏప్రిల్ 14ప్రభాత వార్త:



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం యువతకు ఆదర్శమని, ఆయన గొప్ప దార్శనీకుడు, మేధావి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఉద్ఘటించారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించి, అంబేద్కర్ సేనలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ఆయన రాసిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని, భారత దేశంలో ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన మహా మేధావి అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్వర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు ముత్యాల ప్రసాద్, కాంగ్రెస్ కార్యకర్తలు బాషా రియాజ్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

రామసముద్రం ఏప్రిల్14 ప్రభాతవార్త



మండలకేంద్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ నందు మండల దళిత నాయకులు తో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టి కర్త, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత జ్ఞానశిఖరం ప్రపంచ మేధావి అని అన్నారు. ఈ వేడుకలో పాల్గొన్నా ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జునైద్, మండల మాలమహా నాడు అధ్యక్షులు కృష్ణప్ప,మాజీ జడ్పీటీసీ శివశంకర సమతా సైనిక్ సేవదళ్ అధ్యక్షులు జయరాజ్,అరికల రామాంజులు, మార్కెట్ రమణ, కొమ్ముునారాయణ స్వామి, మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజీ, శివ, బాస్కర్, గంగాధర్, కొండప్ప, వెంకటేష్, వెంకటేష్, గంగప్ప, శేషు, నరసింహులు, ఈ వేడుకల్లో పాల్గొన్నా టిడిపి నాయకులు టిడిపిఅధ్యక్షులు విజయ్ గౌడ్, పెద్దిరెడ్డి, రూపేష్ రెడ్డి,కృష్ణం రాజు, సీతారామ స్వామి,చిన్ను స్వామి, రాజేష్ స్వామి శివారెడ్డి,లోకరాజు,హోటల్ నారాయణ స్వామి బిసి నాయకులు రెడ్డెప్ప, శివకుమార్ రెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

పీలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



జయంతి వేడుకలు నిర్వహిస్తున్న హరి

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని కలికిరి క్రాస్ రోడ్ నందు పెద్ద ఎత్తున బాణ సంచాలు పేల్చి, కేక్ కట్ చేసి, కార్యక్రమాలు జిల్లా యస్ సీ సెల్ అధ్యక్షులు, మరియు మాల మహానాడు అధికార ప్రతినిధి వి. హరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జయంతి సందర్భంగా డాక్టర్ భీమ్ రావ్ రామ్ జీ అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం సృష్టికర్త భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో "రాష్ట్ర మహేశ్వర జంగం సేవా సంఘం "అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున మరియు శివయోగి జగన్నాథ్ కుమార్,కలికిరి మండల మాల మహానాడు అధ్యక్షుడు వి.భాను ప్రకాష్ మర్రికుంటపల్లి సహదేవ,రామకృష్ణ, గిరి, సహదేవ, శ్రీనివాసులు, గంగాధర, సందీప్, శేఖర, అర్జున, అక్బర్, జి.కిరణ్,అనిల్, ధనయ్య, గోపమ్మ, మధు, గోపి, రెహమాన్, నాగరాజ, సతీష్, కళ్యాణ్, విజయ్, పి.గిరి పాల్గొన్నారు.

## అధిక వడ్డీలతో దోచుకుంటున్న వడ్డీ వ్యాపారులు

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

వారం వారం వడ్డీ, వారానికి రూ.10 నుంచి20 వరకు వడ్డీ వసూలు చేస్తూ పేద ప్రజలను దోచుకుంటున్నారని అప్పులు తీసుకున్న పేద ప్రజలు లబోదిబోమంటున్నారు. పట్టణంలోని పెన్నానగర్, సంజీవ్‌నగర్, శ్రీనివాసనగర్, అమృత్‌నగర్ తదితర పేదలు నివసించే ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు సమాచారం. కూలికి వెళ్లే వారికి అవసరానికి అప్పులు ఇచ్చి అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారు. వడ్డీలు కట్టలేక ఇంట్లోని వస్తువులు సైతం అమ్ముకుంటున్నట్లు బాధితులు వాపోతున్నారు. అమృతనగర్‌లో ఓ మహిళ వడ్డీలు కట్టలేక చనిపోయిన సంఘటన కూడా చోటు చేసుకుంది. అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపి పేదలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## ప్రమాద మృతులను స్మరించుకోవడం మన బాధ్యత

పీలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త :



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

బొంబాయి ఓడరేవులో జరిగిన అగ్ని ప్రమాదం ఘటనలో మృతి చెందిన వారిని స్మరించుకోవడం మన అందరి బాధ్యతని పీలేరు శ్రీ దుర్గా గ్యాస్ అధినేత బి. అమరేంద్రనాయక్, అగ్నిమాపక అధికారి ఎస్. మస్తాన్ తెలిపారు. సోమవారం 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబాయి ఓడరేవులో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 231 మంది ప్రజలు మరణించారని, మరో 476 మంది ప్రజలు క్షతగాత్రులయ్యారని గుర్తు చేసుకున్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు మనల మనం ఎలా రక్షించుకోవాలి అని ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు జరుపుకోవాలని నిర్ణయం చేశారన్నారు. అందులో భాగంగా సోమవారం స్మారక దినం పాటిస్తూ అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బందికి 2 నిమిషాల మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రములో పీలేరు అగ్నిమాపక కేంద్రాధికారి యస్. మస్తాన్, లీడింగ్ ఫైర్ మెన్లు కె. నాగి రెడ్డి, ఎస్. చలపతి, హేమాద్రి రెడ్డి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి

మైదుకూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



పట్టణంలో కడప రోడ్డు అంబేద్కర్ విగ్రహానికి నియోజక వర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గజమాల వేసి ఘనంగా అంబేద్కర్ జయంతి సందర్భం గా స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఎంతో మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ ఆయన రాసిన రాజ్యాంగం బడుగు బలహీన వర్గాల వారికి ఎంతోమందికి సమాన హక్కులు, ఫలాలు అందేలా రాజ్యాంగాన్ని కల్పించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంబేద్కర్ గారి నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు.

**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...** ఎమ్మార్పీఎస్ పేరుపోగు వెంకటేశ్వరావు, మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యదర్శి మిద్దె వెంకటరమణ ఆధ్వర్యంలో పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా చేశారు. అనంతరం నిరాశయులకు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తప్పిడి శివ రాష్ట్ర అధికార ప్రతినిధి హరిబాబు జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, మండల అధ్యక్షులు రవి, నాగార్జున, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిఎస్ కర్ణ యూత్ లీడర్ సత్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి

రామసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మండలం లోని వైసీపీ నాయకులతో కలిసి డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జడ్పీటీసీ రామచంద్రారెడ్డి, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ఆదర్శనీయమన్న జడ్పీటీసీ రామచంద్రారెడ్డి .అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయన్న ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరిన జడ్పీటీసీ సి హెచ్ రామచంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో బాస్కర్ గౌడ్, రాష్ట్ర వైసీపీ బిసి నాయకులు గెవన్న,దర్శన్ గౌడ్, వైసీపీ మండలం మైనార్టీనాయకులు సర్దార్ బాషా, ఎంపిటీసీ మస్తాన్ మండల వైసీపీ నియోజకవర్గం మాలమహానాడు నాయకులు అంబరీష్,శివ, నాగప్ప ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒకరు కృషి చేద్దాం

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 14 ప్రభాత వార్త



అంబేద్కర్ హాస్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తాసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ అంబేద్కర్ ఈ దేశంలో అంటరాని వారి హక్కుల కోసమే మాత్రం కాకుండా బడుగులు మైనార్టీ మహిళలు హక్కులు కోసం అలుపెరిగి పోరాటం చేశారని భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని ప్రతి ఒక్కరు ఆ మహనీయుని అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు రెడ్డన్న, హరి ప్రసాద్, విజిలెన్స్ అండ్ జిల్లా మానిటరింగ్ కమిటీ మెంబర్ రాజశేఖర్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్ రాజు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో గిరిజన బాలికకు ఘన సన్మానం

తంబళ్లపల్లె ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః



అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఫోర్డ్ కార్యాలయంలో ఐక్యవేది కన్వీనర్ నరసింహులు అంబేద్కర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు .మారుమూల గిరిజన తండాకు చెందిన బాలిక అనిత ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 913 మార్కులు సాధించింది.ఆ బాలికను తంబళ్లపల్లె కు చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ మున్నా ఘనంగా సత్కరించి అంబేద్కర్ ఆశయాలు నిలిపావు తల్లి అంటూ దీవించారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ సంస్థ ప్రతినిధులు రెడ్డమ్మ, అనిత, ఎస్టి గురుకుల ఉపాధ్యాయుడు వెంకట నారాయణ, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

ఒంటిమిట ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః



మండలం నర్వకాటి పల్లి పంచాయతీ సచివాలయంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ముందుగా నిర్వాహకులు , గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. పేదల పాలిట కల్పవృక్షంగా రాజకీయ విద్యలో చైతన్యం రగిలించిన మహోన్నత వ్యక్తి స్ఫూర్తి ప్రదాత అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు, వెంకటరెడ్డి, గఫూర్, కార్యాలయ సిబ్బంది, సెక్రటరీ చంద్ర, పెద్ద సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

మదనపల్లె ఏప్రిల్ 14 ప్రభాతవార్త :
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడని, ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మునూజారెడ్డిలు తెలిపారు. సోమవారం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్‌హాలులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్టీసి బస్టాండు వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గొళ్ళపల్లె, కాలనీగేటు, గాంధీపురం, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాసంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గొళ్ళపల్లె క్రాస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బివైఎస్ అధ్యక్షులు పునిత్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి. పెద్దఎత్తున పేదలకు అన్నదానం నిర్వహించారు. బెంగుళూరు బస్టాండులో కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. గొళ్ళపల్లె అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షులురాలు నిగార ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. అందే విధంగా సిపిఐ, సిపిఎం, విఆర్‌పిఎస్, విఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. బిజెపి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. కురవంకలో సర్పంచ్ పసుపులేటి చలపతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

## శివోహం ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :
స్థానిక అగస్త్యశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం రిటైర్డ్ ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ దివంగత మూల వెంకటరామిరెడ్డి జ్ఞాపకార్థం భార్య లక్ష్మీదేవి అమెరికాలో ఉంటున్న కుమారులు శ్రీకాంత్ రెడ్డి సుమంత్ రెడ్డి కోడళ్ళు లక్ష్మీ ప్రియ అంబర్ మను మల్లు అర్జున్ రెడ్డి ఆర్యన్ రెడ్డి కుమార్తె జ్యోతిల సహకారంతో అన్న ప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 400 మంది పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారని ప్రతి సోమవారం అన్నప్రసాద సేవ నిరంతరం కొనసాగుతుందని శివోహం అన్న ప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



సంబేపల్లి ఏప్రిల్ 14, ప్రభాతవార్త :
పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భక్తవత్సలం తన సిబ్బందితో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ భక్తవత్సలం మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలో అంటరాని మనం నిర్మూలనకు అక్షరమణ ఆయుధాన్ని ఎక్కిపెట్టి న దర్శనికుడు అని అన్నారు నిరుపేద అనగారిన వర్గాల నిరుపేద అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని అన్నారు యన ఆలోచనలు రాబోయే తరాలకు కూడా మార్గదర్శకం అనే వారిని గుర్తుచేసుకోవడం మన అందరి బాధ్యత అన్నారు న్యాయవాదిగా ఆర్థిక వేత్తగా రాజకీయ వేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు దళితుల మహిళల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని అన్నారు వెనుకబడిన కులాల వర్గాలకు సైతం న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక సౌరభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని మనమందరం ఆయన ఆశయాల స్ఫూర్తిగా చేసుకొని విధుల్లో పునరాగంకితం అవుదామని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీ కాలువలో తగ్గిన నీరు



దువ్వూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:
దువ్వూరు, మైదుకూరు మండలాల్లో ప్రవహించే కేసీ కాలువలో సోమవారం నీటి మట్టం పూర్తిగా తగ్గిపోయింది. ఏప్రిల్ నెల మొదటి వారం నుండి 2అడుగులతో నీరు వస్తుండగా సోమవారం పూర్తిగా తగ్గిపోయింది. రాజోలి వద్ద కుందూ నదిలో నీటి ప్రవాహం అంతంత మాత్రమే ఉండటంతో కేసీ కాలువలో కూడ నీరు తగ్గిపోయినట్లు కేసీ అధికారులు తెలిపారు. బహుషా ఇక కాలువకు నీరు రాకపోవచ్చు అని పేర్కొన్నారు. ప్రస్తుతం కేసీ కాలువ కింద పంటలు కూడ దాదాపు 90శాతం దిగుబడులు వచ్చాయి. ఇంకా 10శాతం మాత్రమే అక్కడక్కడ కొర్ర, నూగు పంటలు ఉన్నాయి. కేసీ అధికారుల సూచనల మేరకు కాలువకు నీరు వచ్చే అవకాశం లేదని తెలిపారు.

## రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్

దువ్వూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణలు అన్నారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సంధర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనిఆడారు. అలాగే తెలుగు గంగా బంగ్లాలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ ప్రజాసంఘాల నాయకులు, జనసేన, తెలుగుదేశం, బీజేపి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాంబాబు, తహేర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎంవిఐ




బద్వేలు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :
ఈ నెల 14 నుండి 20వ తారీఖు వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అగ్నిమాపక ఇన్‌చార్జి ఆఫీసర్ చంద్రుడు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాల నివారణ కరపత్రాలను ఎంవీఐ శేఖర్‌రావు,ఆర్టీసీ డిఎం నిరం జన్‌లు చేతులమీదుగా ప్రారంభించారు. ముందుగా అగ్ని ప్రమాదంలో మృతిచెందిన పలువురికి నివాళులర్పించారు. అనంతరం బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకునిఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితులుగా విచ్చేసిన ఎంవీఐ శేఖర్‌రావు, ఆర్టీసీ డిఎం నిరంజన్‌లు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం నివారణపై ప్రజలందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కడైనా అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా అగ్ని ప్రమాదాలను ఎలా నివారించుకోవాలనే అంశంపై ప్రతి సంవత్సరం అగ్నిమాపక సిబ్బంది వారోత్సవాల ద్వారా అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలందరికీ వివరించడం వలన అగ్ని ప్రమాదాలను చాలా వరకు అరికట్టగలిగారన్నారు. ఏవైనా అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు వెంటనే 101 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, వెంటనే ప్రమాదాలను అరికట్టే విధంగా అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్‌లు సుధాకర్,హరిక్రిష్ణ, డ్రైవర్ ఆపరేటర్ చెన్నయ్య ప్రభాకర్‌రావు, ఫైర్‌మెన్ కృష్ణానాయక్, శ్రీనివాసుల రెడ్డి, సిద్దేశ్వర , పుల్లయ్య, హోంగార్డులు,బాలయ్య, ఆసిం, రాజు, రాజశేఖర్, మరియు క్లాస్ 1 కాంట్రాక్టర్ బీరం రాజశేఖర్‌రెడ్డి, అచ్చుకాల రాజశేకర్, శ్రీనివాసులు,సాఫ్ట్‌వేర్‌నాని, బాలిరెడ్డి, పీరయ్యతోపాటు పలువురు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :
భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆర్‌అండ్ బి బంగ్లా వద్ద నుంచి ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, మాజీ స్టేట్ డైరెక్టర్ సుందర రామిరెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా కోలాటం నిర్వహిస్తూ నెల్లూరు రోడ్డులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు పలువురు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన మహానుబావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు గానుగపెంట రమేష్ బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ మునెయ్య, వంకెల పోలిరెడ్డి , క్లాస్ 1 కాంట్రాక్టర్ తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, పంగా చెన్న క్రిష్ణారెడ్డి, ఓబుళరెడ్డి, గొడుగునూరు ప్రతాప్, మౌలాలి, నాగేశ్వరరావు,డాక్టర్ శ్రీను, చింతల చెరువు నారాయణ, మల్లేశ్వర్‌రెడ్డి,చెన్నయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

**డిబిఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి :** దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగిపోగు చిన్నయ్య, పలువురి ఆధ్వర్యంలో డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి భారత రాజ్యాంగాన్ని రచించి దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన మహానుబావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని, బడుగులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త
భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భావి భారత పౌరుల కోసం, సమ సమాజ స్థాపన కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త గొప్ప రాజకీయ నేత గొప్ప సంఘసంస్కర్త అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.భారతదేశ ప్రభుత్వం భారతరత్న అవార్డు కూడా అందజేయడం జరిగిందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై అచ్యుతరాజు, బద్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబవరం సుధాకర్ రెడ్డి, జయరాం, అమర్నాథ్ రెడ్డి ఉత్తన్న మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.



## పీలేరులో ఎమ్మెల్యే కిషోర్ విస్తృత పర్యటన


బాధితులను, బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిషోర్

పీలేరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు మండలంలో విస్తృత పర్యటన చేశారు. సోమవారం ఆయన మండలంలోని యర్రగుంటపల్లి గ్రామం, బసిరెడ్డిగారిపల్లిలో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకొంటున్న వెంకటరమణా రెడ్డి, ముదుపులవేముల వారిపల్లిలో భక్తవస్థల రెడ్డి, మారంరెడ్డిగారిపల్లిలో గోవర్ధన్ రెడ్డిల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి, అలాగే వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉంటూ ఇటీవల మృతి చెందిన ముతవల్లి రియాజుల్లా ఇంటికి కూడా వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ కన్వీనర్ కోటపల్లి బాబురెడ్డి, పీలేరు మండల పార్టీ అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్మూర్తి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు రెడ్డి అప్ప రెడ్డి, యువ అధ్యక్షులు పసుపులేటి లక్ష్మీకర, షౌకత్, పట్టణ యువ అధ్యక్షులు నల్లారి రియాజ్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి



లక్కిరెడ్డిపల్లి ; ఏప్రిల్ 14 ప్రభాత వార్త
ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి సోదరుడు డాక్టర్ మల్లీ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం కోరంపేట లో నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వేద పండితులు మంగళ వాయిద్యాల మధ్య లక్ష్మీప్రసాద్ కి స్వాగతం పలికారు శ్రీ కంటేశ్వర స్వామి పార్వతి గణపతి నవగ్రహ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నందీశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. వేద పండితులచే పూజలు నిర్వహించి మండల టిడిపి యువజన నాయకుడు యనమల మదన్మోహన్ ఏపిసీసీ మాజీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫి నాయక్ సయ్యద్ మసూద్ అలీ ఓబులేసు రవిశంకర్ కిట్టు ఉమా శంకర్ రెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)
రాజంపేటలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి సోమవారం బిజెపి నాయకులు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని లిఖించిన వ్యక్తి, సమ సమాజ స్థాపకుడు రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడిగా భారతదేశ చరిత్రలో నిలిచిపోయిన మహానుభావుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయాలను నమ్ముతూ, అందరికీ సమాన హక్కులు, అవకాశాలు అందే సమాజం కోసం మనం కలసి కృషి చేయాలన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరిస్తూ..వారికి ఘన నివాళులు ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోగరాజు రమణయ్య, బిజెపి మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి తోట ధీరజ్, పట్టణ అధ్యక్షులు వివి రమణ, మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి కృష్ణ, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సునీత, తోట నగేష్, బిజెపి జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ పాపయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

రాజంపేట అర్బన్ ఏప్రిల్ 14ప్రభాతవా ర్త
రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు రాజంపేట, నందలూరులో ఘనంగా జరిగాయి. రాజంపేటలో స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద వున్న అంబేద్కర్



విగ్రహానికి కూటమి నాయకులతోపాటు, మాల మహానాడు నేతలు నిలువెత్తు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేశ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి,పోతుగుంట రమేష్ నాయుడు, ఇంకా పలువురు నాయకులు నివాళులు అర్పించారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్, కొమ్మ ఎల్లయ్య , చంగల్ రాయుడు, మాట్లాడుతూ రాజ్యాంగం సమాజంలోని ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ, సమానవత్వం,గౌరవం కల్పించే రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని కొనియాడారు. ప్రపంచ మేధావుల్లో ఒకరు గుర్తింపు పొందిన మహానుభావుడు ఆర్థిక వేత్త , రాజకీయ మేధావి, మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.



## ప్రిలిమినరీ ఎంక్వైరీ తప్పనిసరి కాదు

### (అవినీతి నిరోధక కేసుల్లో స్పష్టం చేసిన సుప్రీం కోర్టు)

బద్వేలు లీగల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :
ప్రభుత్వ ఉద్యోగులపై అవినీతి నిరోధక చట్టం క్రింద సంబంధిత కేసుల్లో ప్రాథమిక విచారణ తప్పనిసరి కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. నిందితులుగా ఉన్నవారు ప్రతి కేసులోను ప్రాథమిక విచారణ కోరే హక్కే లేదని పేర్కొనింది. అవినీతి నిరోధక చట్టం క్రింద నమోదైన కేసులు సహా మరికొన్ని కేసుల్లో ప్రాథమిక విచారణ అవసరమే అయినప్పటికీ క్రిమినల్ కేసులు నమోదైనపుడు ఇటువంటి విచారణ తప్పనిసరి కాదని, సంబంధిత కేసుల్లో అందిన సమాచారాన్ని నిర్ధారించుకునేందుకు కూడా ప్రిలిమినరీ ఎంక్వైరీ అవసరమే లేదని, అయితే సదరు సమాచారం గుర్తించదగ్గ నేరం అవునో, కాదో నిర్ధారించుకునేందుకు మాత్రమే ఉపయోగపడుతుందని పేర్కొనింది. ఈ మేరకు సుప్రీం కోర్టు ధర్మాసనం కర్ణాటక లోకాయుక్త న్యాయస్థానం నమోదు చేసిన కేసు విచారణ సందర్భంగా ఈ తీర్పును వెలువరించింది. కర్ణాటక లోకాయుక్త న్యాయస్థానం పోలీస్ స్టేషన్‌లో ఒక ప్రభుత్వ ఉద్యోగిపై అవినీతి నిరోధక చట్టం క్రింద కేసు నమోదు కాగా ఆదాయానికి మించి ఆస్తులు కలిగి వున్నారంటూ ఎస్పీ ఆదేశాల మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ప్రాథమిక విచారణ జరపకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారంటూ కర్ణాటక హైకోర్టు క్రిందటి సంవత్సరం మార్చిలో ఈ కేసును కొట్టివేసింది. దీంతో హైకోర్టు చర్యను అప్పీలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. అవినీతి నిరోధక చట్టం క్రింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కట్టే ముందు ప్రాథమిక విచారణ తప్పనిసరా? కాదా? అనే అంశాన్ని సుప్రీం కోర్టు పరిశీలించి నిందితుడిపై ఎఫ్ఐఆర్‌ను కొనసాగిస్తూ తీర్పును వెలువరించింది. ఒక ప్రభుత్వ సేవకుడు నేరానికి సంబంధించిన సమాచారం అందినపుడు ఆ సమాచారం సహేతుకంగా ఉన్నపుడు నేరం జరిగిందని హేతుబద్ధంగా ఆలోచించే ఏ వ్యక్తికైనా అనిపించే విధంగా సమాచారం వున్నపుడు ప్రిలిమినరీ ఎంక్వైరీని నివారించవచ్చుననే అబిప్రాయాన్ని సుప్రీం కోర్టు వ్యక్తీకరిస్తూ స్పష్టం చేసింది.

## అంగన్వాడి సెంటర్ల భవనాలను శిధిలావస్థలకు చేరడంపై ఎవరి నిర్లక్ష్యం



మైదుకూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:
మండలంలోని విశ్వనాధపురం గ్రామ పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అంగన్వాడి సెంటర్ల భవనాలను అసంపూర్తిగా పనులు చేయకుండా వదిలేయడంతో శిథిలావస్థకు చేరాయి. విశ్వనాధపురం హరిజనవాడ, గంగవరం, గ్రామాలలో రెండు అంగన్వాడీ సెంటర్ ల బిల్డింగ్స్ రూములను స్లాబ్ వరకు పనులు చేసి వదిలేయడంతో గోడలు దెబ్బతిని శిథిలావస్థకు చేరాయి. అంతేకాకుండా రాత్రి సమయాలలో మందుబాబులకు అడ్డాగా మార్చుకున్నారు. విశ్వనాధపురం పంచాయతీలోని గ్రామాలలో ఐదు అంగన్వాడీ సెంటర్లు మంజూరు కాగా వాటిలో మూడు నిర్మాణం జరిపి మిగతా రెండు భవనాలను పూర్తి చేయకుండా వదిలివేయడం వెనుక గ్రామాలపై చిన్న చూపు చూడడం నాయకులకు తగునా అని స్థానిక ప్రజలు మీడియాకు తెలిపారు. ఇప్పటికైనా గత ప్రభుత్వాల తప్పిదాలు చేయకుండా మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మా గ్రామాల వైపు చూసి అంగన్వాడి సెంటర్లను పరిశీలించి వాటిపై విచారణ జరిపించి భవనాలను పూర్తి చేయించాలని, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు సహకారం అందించాలని ఎమ్మెల్యేని వేడుకుంటున్నారు.

## వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం



రాయచోటి ఏప్రిల్ 14 ప్రభాత వార్త
గొర్లముదివీడు మండలం చెర్లోపల్లి గ్రామంలోని శ్రీ రామాలయంలో సోమవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాల తళుకులతో, పుష్పాలతో అలంకరించబడింది. కార్యక్రమం ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగింది.ఈ పవిత్ర కార్యక్రమంలో చింతం శ్రీనివాసులు రెడ్డి దంపతులు కళ్యాణ సేవలు నిర్వహించడమే కాక, అన్నప్రసాద వితరణ ద్వారా భక్తులకు తృప్తిని కలిగించారు. వేద పండితులు మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా పూజలు నిర్వహించారు. ముడిపూసిన గణపతి పూజతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరగడం విశేషం. కళ్యాణం అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పిల్లలు, యువతరము ఆలయ ప్రాంగణంలో రామాయణ గీతాలు, నృత్యాలు ప్రదర్శించి అందరి మనసును గెలుచుకున్నారు.బ్రాహ్మణ స్వాములు "కళ్యాణం అంటే లోక కళ్యాణానికి ప్రతీక" అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించి పవిత్ర దర్శనం పొందారు. అన్నప్రసాద వితరణలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకళ్యాణవెంకటేశ్వర స్వామి తిరణాల వేడుకలు



రామసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త
మండలం మాలేనత్తం గ్రామ పంచాయతీ సింగం వారి పల్లె గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ కళ్యాణవెంకటేశ్వర స్వామి తిరునాళ్ల లో స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా, ఎమ్మెల్యే తనయుడు జునైద్ టిడిపి నాయకులు, గ్రామస్థులు బానసంచాలు కాలుస్తూ మేళతాళలతో పూలహారాలతో ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు.అర్చకులు వేద మంత్రాల ఆశీర్వాదములతో వారిని దీవించి స్వామి ని దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సుధాకర్ రెడ్డి,పెద్ది రెడ్డి, రూపేష్ రెడ్డి, కృష్ణంరాజు బాలు,లోకేష్ రెడ్డి మహేష్ రెడ్డి, హోటల్ నారాయణ స్వామి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య కొండ మహా శివునికి గోదానం.

తంబళ్లపల్లె ఏప్రిల్ 14 ప్రభాతవార్త ః
మల్లయ్య కొండలోవెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయానికి గోపి దిన్ని పంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు దేరంగుల చంద్ర కుటుంబ సభ్యులు ఆవు దూడను గోదానం చేశారు. ఈ సందర్భంగా గోవులకు



సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ఆలయ ఈవో ముని రాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్టాలకు అప్పగించారు. గోదానం చేసిన చంద్ర కుటుంబ సభ్యులకు ఆలయ ఈవో తో పాటు అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపి దిన్నె మాజీ సర్పంచ్ ఉత్తమరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, టిడిపి మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.